**ప్రకాశం జిల్లా** **తేది:23-08-2025**

**సకాలంలో స్పందించి ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తి యొక్క ప్రాణాలు కాపాడిన ప్రకాశం జిల్లా పోలీసులు.**

**మార్కాపురం పట్టణానికి చెందిన తనీర్ సురేంద్ర (వయస్సు: 33 సంవత్సరాలు) అనే వ్యక్తి కుటుంబ సమస్యల కారణంగా తేది: 23-08-2025 ఉదయం సుమారు 10:00 గంటలకు "తాను చనిపోతున్నానని చెప్పి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, రైల్వే ట్రాక్ వైపు వెళ్లాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తన అక్క వెంటనే మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం తెలియపరిచినది. మార్కాపురం డీఎస్పీ గారు మరియు సీఐ గారి ఆదేశాల మేరకు, ఎస్సై అంకమ్మరావు మరియు సిబ్బంది, ఐటీ కోర్ టీం సాయంతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సురేంద్ర ఉన్న ప్రదేశాన్ని గుర్తించారు. వెంటనే రైల్వే ట్రాక్ వద్దకు చేరుకొని అతని ప్రాణాలను కాపాడడం జరిగింది. ఆ తర్వాత అతనికి కౌన్సిలింగ్ నిర్వహించి, మానసికంగా ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు అప్పగించారు.**

**వెంటనే స్పందించి సదరు వ్యక్తి యొక్క ప్రాణాలను చాకచక్యంతో కాపాడిన పోలీసులకు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.**

**విధి నిర్వహణలో మంచి పనితీరు కనబర్చిన మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ SI అంకమ్మరావు మరియు వారి సిబ్బంది కానిస్టేబుల్స్ PC 3593 కాశీ రావు, PC 3953 రంగనాయకులు మరియు ఐటి కోర్ సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు అభినందించారు.**

